నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 11 ఆగస్టు 2025 పేజీలు 8


### పుంజాల శివశంకర్ దేశానికి చేసిన

# సేవలు మరువలేనివి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 10: మాజీ గవర్నర్ , కాంగ్రెస్ పార్టీ స్వర్గీయ పుంజాల శివశంకర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు అన్నారు. పుంజల శివశంకర్ 96వ జయంతి వేడుకలు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ గవర్నర్ దత్తాత్రేయ పాల్గొని పుంజాల శివశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుంజాల శివశంకర్ ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ మంత్రివర్గాల్లో కీలకమైన మంత్రిగా పనిచేశారని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలోని మామిడిపల్లిలో జన్మించి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 1979లో సికింద్రాబాద్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రభుత్వాల్లో విదేశాంగ శాఖ, న్యాయ, పెట్రోలియం శాఖ వంటి పలు కీలక శాఖలకు మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారని వివరించారు. సిక్కిం, కేరళ గవర్నర్‌గా కూడా పని చేసి తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారని తెలిపారు. ఆయన రాజకీయ రంగానికి అంకితం చేశారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్ర రావు, ప్రభుత్వ సలహాదారుడు కేశవరావు, సామాజికవేత్త జేబి రాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఎన్.వి.ఆర్ బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫెస్ట్



నిజాంపేట్ మేజర్ న్యూస్ :79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కూకట్‌పల్లి జయానగర్ అమీ స్పోర్ట్స్ అరేనాలో ఎన్ వి ఆర్ బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫెస్ట్ ను వివేకానంద నగర్ 122 డివిజన్ బీజేపీ అధ్యక్షులు డా. ఎన్. వంశి రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో స్థానిక యువతతో పాటు పలువురు క్రీడాభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించి ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడల ద్వారా స్నేహభావం, ఐక్యత పెంపొందించడమే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని తెలిపారు. గెలుపోటములు సహజం అని వాటిని వ్యక్తిగతంగా తీసుకోవద్దని గెలిచిన వారినీ అభినందించాలని, ఓడిన వారిని గౌరవించాలని తెలిపారు. యువత క్రీడలలో చురుకుగా పాల్గొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు దేశానికి గౌరవం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భాస్కర్ గౌడ్, గోపాల్ రావు, వేణు, రేపన్ రాజు, కృష్ణ తదితరులు క్రీడాభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కాలనీ అభివృద్ధి కోసం ఒకే తాటిపై ఉండాలి

### ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



ఎల్బీనగర్, మేజర్ న్యూస్: కలిసికట్టుగా ఒకే తాటిపై ఉండి మీ కాలనీ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఆదివారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ప్రియదర్శిని కాలనీవాసుల కోరిక మేరకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించారు. కొన్ని రోజులుగా కాలనీలో అపార్ట్మెంట్, ఇండిపెండెంట్ ఇండ్ల వారి మధ్య మనస్పర్థలు రావడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీ వాసులు కలిసికట్టుగా ఉండాలని కాలనీ అభివృద్ధి కోసం మేము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,మల్లీశ్వరి రెడ్డి,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి ,అనిల్ కుమార్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాలు, రక్షాబంధన్ ఉత్సవాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జెఎల్ ఎస్ నగర్ లో ఆదివారం నిర్వహించిన బోనాల ఉత్సవాల కు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరైనారు. ప్రత్యేక పూజకు హాజరైన వారిరువురుని ఉత్సవ కమిటీ నిర్వాహకులు , శాలువాలతో సన్మానించారు. అనంతరం మహిళా కార్యకర్తలు రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మైనంపల్లి హన్మంత రావుకు రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, గౌతంనగర్, మల్కాజిగిరి, మౌలాలి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ ల అధ్యక్షులు వైనాల ప్రవీణ్, జీడి సంపత్, వినోద్ యాదవ్ సత్యమూర్తి మల్కాజిగిరి మీడియా కన్వీనర్ నిరంజన్, సీనియర్ నాయకులు పరమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



## శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ తల్లి బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి శ్రావణమాస బోనాల కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాస బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పిఏసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నిజాంపేట్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, నాచారం మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, అర్కల అనంత స్వామి ముదిరాజ్, సాయి యాదవ్, షామీర్పేట్ హనుమంతరావు, కోర్ర శంకర్ నాయక్, 125 డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ్య, సత్తి రెడ్డి, మహిపాల్ రెడ్డి, 24 వ వార్డు ప్రెసిడెంట్ రమేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎస్వీ సురేందర్ రెడ్డి, ధర్మారెడ్డి, పోలీస్ గోవింద్ రెడ్డి, ఆకుల బాబు, రవీందర్ నాయక్, బైండ్ల గోపాల్, బాలకృష్ణ, విష్ణు, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'పిట్టల నాగరాజు' జన్మదిన వేడుక



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు పిట్టల నాగరాజు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సంద ర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను కలిసి పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలిపారు. వారందరి ఆనందోత్సాహాల నడు మ 'నాగరాజు' చేత మైనంపల్లి హన్మంతరా వు కేక్ కట్ చేయించి, ఆయనకు తినిపించి బర్త్ డే గ్రీటింగ్స్ తెలియజేశారు. సామాజిక సేవా కార్యక్రమాలతో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకు అంకిత మైన పిట్టల నాగరాజుకు రానున్న రోజులలో మరిన్ని ఉన్నత పదవులు అలరించి ప్రజా సేవకు అంకితం కావాలని ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు ఆశీస్సులు అంద జేశారు. మైనంపల్లి హన్మంతరావు ఇచ్చిన ప్రోత్సహం, సేవా స్ఫూర్తితో మరింత ఉత్సా హంతో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టతకు తాను పని చేస్తానని పిట్టల నాగరాజు చెప్పా రు. తనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు అందజేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞత లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ , గౌతం నగర్ డివిజన్ అధ్యక్షుడు వైనాల ప్రవీ ణ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, రాజు, మహమూదా బేగం, జాన్ బీ తదతరులు పాల్గొన్నారు.



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: 18వ వారపు పూలహారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దోరపల్లి రమేష్, దోరపల్లి సురేష్ గారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాంగ్రెస్ ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ శానవాస్ గారు, బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ గార్లకు పూలమాలలతో నివాళులర్పించారు."ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శం, మరిన్ని నిర్వహించాలి" అని ఆయన అభిప్రాయపడ్డారు.అలాగే గణేష్ గౌడ్, లేబరెడ్డ సోదరులు సహా అనేక మంది హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హాస్య నటుల సేవలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**- టి పి టి సి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త**







సాయి రామ్ కి ఉప్పల శ్రీనివాస్ గుప్త అందజేశారు.

హయత్ నగర్, మేజర్ న్యూస్: హాస్యనటుల సేవలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని టీబీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. శనివారం తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ నమోదు కొరకు నాట్య నీరాజనం ప్రముఖ హాస్య నటుడు పద్మశ్రీ రేలంగి, పద్మనాభం జయంతి పురస్కరించుకుని తెలంగాణ సారస్వత పరిషత్తు బొగ్గులకుంటలో జరిగిన కళా నిలయం కళా సంస్కృతిక సేవా సంస్థ హాస్యోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా 1990 లో ఆక్టింగ్ చేసిన వాళ్ళకి, డాన్స్ స్టూడెంట్స్, టీచర్స్ కి అవార్డ్ ప్రదానం చేశారు. రేలంగి ఎక్సెన్స్అవార్డ్ నీ సందీప్ కి పద్మనాభం ఎక్సెన్స్ అవార్డ్ నీ

## తెలంగాణ కబడ్డీ లీగ్ ఫైనల్ రౌండ్ సెలెక్షన్





నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ కబడ్డీ లీగ్ ఫైనల్ రౌండ్ సెలెక్షన్ ఆదివారం విజయవంతంగా పూర్తయింది. మొత్తం 220 మంది ఆటగాళ్లు ఈ సెలెక్షన్‌లో పాల్గొన్నారు. కఠినమైన ఎంపిక ప్రక్రియ అనంతరం, అన్ని విభాగాల నుండి 8 జట్లు ఎంపికయ్యాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ అజీజ్ ఖాన్, సెలెక్షన్ కమిటీ సభ్యులు, టెక్నికల్ అధికారుల పర్యవేక్షణలో ఈ ఎంపిక కార్యక్రమం జరిగింది. తెలంగాణ కబడ్డీ లీగ్ ఆగస్టు 28 నుండి ప్రారంభం కానుందని నిర్వాహకులు తెలిపారు.




## పలు శుభకార్యల్లో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : వివిధ ప్రాంతాల్లో జరిగిన పలు శుభకార్యాల వేడుకలు, వివాహ వేడుకలు, మల్లంపేట్ లోని శ్రీశ్రీశ్రీ మాల పోచమ్మ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కళ్యాణం, గృహప్రవేశ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణం వందే జగద్గురుం !



ముషీరాబాద్,మేజర్న్యూస్ః విజయ మాధవి సేవా సాంస్కృతిక అకాడమీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణజన్మాష్టమిని పురస్కరించుకుని 'కృష్ణం వందే జగద్గురుం'శీర్షికన ఈనెల 16న ఉదయం 9గం.ల నుండి సా.5గం.లవరకు బాలల నృత్య ప్రదర్శన గోపికా శ్రీకృష్ణుల వేషధారణ...పోటీలు..సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు విజయమాధవి , విధిసాయిజ పేర్కొన్నారు. 7416273368లేదా 63059 55149 నెంబర్‌కు వివరాలకోసం , ముందుగా రిజిస్ట్రేషన్ కోసం సంప్రదించాలని తెలిపారు.

**MARRIAGE NOTICE**

No. DUBA/Cons/434/MR/2025-(38)
Dated: 05/08/2025

Mr. KAMAL GODUGULURI
Son of RATNAM GODUGULURI
Resident of FLAT NO 301 PANDURANGA CENTRAL, ROAD NO 09- IV BANDARI LAYOUT, NIZAMPET, MEDCHAL PIN: 500090, TELANGANA, INDIA.
Present Address: AL MANKHOL GOLDEN SANDS 6 BUILDING, FLAT NUMBER 606, DUBAI, UAE.

AND Miss. JULIE GEN EDAGA SARMIENTO
Daughter of GENE FRANCIS R. SARMIENTO
Resident of NABILID ROXAS ZAMBOANGA DEL NORTE, PHILIPPINES.
Present Address: AL MANKHOL GOLDEN SANDS 6 BUILDING, FLAT NUMBER 606, DUBAI, UAE.

Above mentioned Indian national & Filipino national are presently residing in the UAE have given notice of intended marriage between them under the Foreign Marriages Act, 1969. If anyone has any objection to the proposed marriage, he/she should file the same with the undersigned according to the procedure laid down under the Act/ Rules within thirty days from the date of publication of this Notice on Email: cons1.dubai@mea.gov.in, cons3.dubai@mea.gov.in.

Pabitra Kr. Majumder, Marriage Officer
Consulate General of India
P.O.BOX:737, DUBAI (UAE), FAX NO.0097143970453
Email:cons1.dubai@mea.gov.in, cons3.dubai@mea.gov.in

This notice is published under the responsibility of the advertiser

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT KUSHAIGUDA
IN
O.S.No. 619 OF 2025

Between:
1. Smt. Korde Sumithra Devi, W/o Late Ramu Korde, age 66 years, occ: Home maker. 2. Korde Vamshi Babu, S/o Late Ramu Korde, age: 43 years, occ: Software Employee. 3. Korde Varun Babu, S/o Late Ramu Korde, age 41 years, occ: Software Employee,
All three resident of R/o H.No. 21-133/2, Pilot Raj Kumar Road, Uttam Nagar, Safilguda 3rd cross road, Malkajgiri mandal, Medchal-Malkajgiri District, 500047. 4. Laxman Rao Korde, S/o Late Koride Vittalaiah, age 66 years, occ: Retd. Govt. Employee. 5. Koride Rajya Lakshmi, D/o Late Koride Vittalaiah, age 64 years, occ: Home Maker.6. Koride Venkata Ramana, S/o Late Koride Vittalaiah, age 61 years, occ: purohith. 7. Korede Madhusudhan, S/o Late Koride Vittalaiah, age 55 years, occ: Purohith.
All four are resident of H.No. H.No. 13-78, Yadav Nagar, Behind Bank of India, Opp Brindavan colony, Malkajgiri Village and Mandal, Medchal-Malkajgiri District, Telangana, 500047. ..Plaintiffs
AND
1. Mandal Revenue Officer, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District, Telangana.
2. All Concerned. ..Defendants
To,
ALL CONCERNED
Take notice that the Plaintiffs have filed the above suit to declare them as legal heirs and successors of deceased Late Korde Vittalaiah S/o Koride Kodanda Ramaiah who died on 18-12-2020 and the suit stands posted to 10-09-2025. If any person or persons having any Objections or Claims they may appear before the above court on 10-09-2025at 10:30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.
(BY ORDER OF THE COURT)
P.V.YADAGIRI SHARMA
ADVOCATE
Phone: 9010686000/9505686000
(COUNSEL FOR THE PLAINTIFFS)

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని పలు సమస్యలపై అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి

### వైదేహినగర్ నార్త్ కాలనీ రోడ్ నెం. 12లో డ్రైనేజీ పనులు ప్రారంభించాలని సూచంచిన ఎమ్మెల్యే



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని పలు కాలనీలలోని డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజగోపాల్, మేనేజర్ సిరివెన్నెల తో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తన కార్యాలయంలో చర్చించారు. దానిలో భాగంగా వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు ఇచ్చిన వినతి పత్రంలోని డ్రైనేజీ సమస్యలను త్వరగా పరిష్కరించాలని, వైదేహినగర్ నార్త్ కాలనీ రోడ్ నెంబర్ 12లో డ్రైనేజీ పనులు నెల క్రితం ప్రారంభిస్తామని చెప్పి డ్రైనేజీ పైపులను అక్కడ వేశారని పనలను త్వరితగతిన ప్రారంభించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. స్పందించిన జలమండలి అధికారులు రెండు మూడు రోజులలో కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు ప్రారంభించేటట్లు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు మాట్లాడుతూ కాలనీలోని డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేటట్లు చేయిస్తున్న నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, జలమండలి అధికారులకు, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి లకు అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు, కోశాధికారి నాగరాజు పాల్గొన్నారు.

# సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నాం







హయత్ నగర్, మేజర్ న్యూస్: భారీ వర్షాల దృశ్య ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా సహాయక చర్యలకు అధికారులతో కలిసి సిద్ధంగా ఉన్నాను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని వీరభద్ర నగర్ కాలనీలో శనివారం సాయంత్రం నుండి కురుస్తున్న భారీ వర్షం కారణంగా హయత్ నగర్ డివిజన్లోని ట్రంక్ లైన్ కుంగిపోవడంతో వీరభద్ర నగర్ కాలనీ కి డైవర్ట్ అయిన డ్రైనేజీ మురుగునీరు కాలనీ రోడ్లపై చెరువుల తలపిస్తున్నాయని కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డికి కాలనీ వాసులు తెలియజేయడంతో వెంటనే పొంగుతున్న డ్రైనేజ్ మాన్ హొల్స్ వద్దకు వెళ్లి హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్బి, జిహెచ్ఎంసి, హైడ్రా అధికారుల సమన్వయంతో వారి యంత్రాంగాన్ని తెప్పించి సమస్య పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు విజయేందర్ రెడ్డి, గాలయ్య, నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, భరతయ్య చారి, విఠల్, గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, స్వామి, భారత్, సందీప్, అధికారులు జలమండలి డీజీఎం రాజ్ గోపాల్, ఏఈ రాజు, హైడ్రా వేణు, మాన్సూన్ టీం పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి పోచమ్మ దేవతల బోనాల జాతర

దుండిగల్ మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి పోచమ్మ దేవతల బోనాల జాతర ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి పోచమ్మ దేవతల బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాజరాజేశ్వరి మాత ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్ తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, సాయి యాదవ్, శంకర్ నాయక్, అనంత స్వామి, షామీర్పేట్ హనుమంతరావు, మాజీ ఎంపీటీసీలు రామరాజు, మహేష్, నరేందర్, వెంకటేష్, 125 డివిజన్ ప్రెసిడెంట్ విజయ రామ్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, పాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ్య, ఈ శ్రీనివాస్, యువ నాయకులు విష్ణు యాదవ్, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





## ఇళ్లల్లోకి చేరిన నీరు.. సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్





హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్లోని ఇంజాపూర్ రోడ్ లో ఉన్న లక్ష్మీ ప్రియ కాలనీలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వర్షం నీరు భారీగా చేరి ఇళ్లలోకి వెళ్లాలన్నా వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది, పూర్తిగా వరద నీరు కాలనీ రోడ్లపై నుండి ఇంట్లోకి చేరడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన జీహెచ్ ఎం సి సిబ్బందిని పిలిచి కాలువ తవ్వి కిందకీ నీటిని పంపించేలా చర్యలు చేపట్టారు. కాగా, కాలనీ ఎదురుగా ఉన్న ల్యాండ్ కబ్జాకి గురి కావడంతోనే ముంపు సమస్య ఏర్పడుతుందని కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి, పోచమ్మ బోనాల జాతర





దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి, పోచమ్మ దేవతల బోనాలు, జాతర ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి, పోచమ్మ దేవతల బోనాలు, జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని తెలిపారు. ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ జక్కుల కృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్,పాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, వాపుల శ్రీనివాస్, శ్రీశైలం, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వైదేహినగర్ కాలనీ పేరును వాడుకుంటే ఉపేక్షించేది లేదు



- కాలనీ ఐక్యత అందరి బాధ్యత
- కలిసుందాం – కాలనీని అభివృద్ధి చేసుకుందాం
- వైదేహినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం

వనస్థలిపురం,మేజర్న్యూస్ః వైదేహినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ సంఘం అనుమతి లేకుండా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్న వారు కూడా కాలనీని అప్రతిష్ట పాలు చేసే అలోచనలో ఉన్నారని, కాలనీని ఐక్యంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యతగా స్వీకరించాలని వైదేహినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి. దామోదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.సిహెచ్. వెంకటేశ్వర్లు తెలిపారు. కాలనీ ప్రతిష్టను దిగజార్చే విధంగా వైదేహినగర్ కాలనీ పేరును ఎవరు వాడుకున్నా ఉపేక్షించేది లేదని ఆదివారం జరిగిన కాలనీ జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మాణం జరిగిందని వారు తెలిపారు. వైదేహినగర్ కాలనీ రిజిస్ట్రేషన్ నెంబర్ కానీ, కాలనీ పేరు గాని వాడుకొని పాడు చేసే వారి పట్ల ఉపేక్షించ వద్దని కాలనీ వాసులు తీర్మానించినట్లు చెప్పారు. . వైదేహినగర్ కాలనీ మొత్తం 824 ప్లాట్ల లే అవుట్ అని వారందరి సమ్మతితో ఆదివారం జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి పలు తీర్మాణాలు చేసినట్లు తెలిపారు. తమ కాలనీ పేరుతో ఏర్పాటు అయిన నార్త్ కాలనీ అసోసియేషన్‌ను తాము పరిగణలోకి తీసుకోవడం లేదని వారు తెలిపారు. అభివృద్ధి కోసం వైదేహినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులమంతా కృషి చేస్తున్నామని అందులో భాగంగానే స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, పార్లమెంట్ సభ్యుల సహకారంతో కాలనీలోని సాయిబాబా దేవాలయం వద్ద ఉన్న ప్రధాన సమస్యను పరిష్కరించుకొని సిసి రోడ్డు వేయించగలిగామని తెలిపారు. అదే విధంగా కాలనీలో 8 సిసి రోడ్లకు, 3 డ్రైనేజీ పైప్‌లైన్ల పనులకు ప్రపోషల్స్ పంపామని అవి మంజూరు దశలో ఉన్నాయన్నారు. మరో ప్రధాన సమస్య అయిన 118 జిఓ సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు యాష్కి గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రె విన్యూ మంత్రులను కలిశామని తెలిపారు. ఓపెన్ ల్యాండ్ టాక్స్ విషయం కూడా జిహెచ్‌ఎమ్‌సి కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లామని వివరించారు. రాబోయే పంద్రాగస్టు వేడుకలను ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించేందుకు జనరల్ బాడీ సమావేశంలో తీర్మాణించినట్లు కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు దామోదర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కిషన్ రావు, కోశాధికారి కె. శివరాంప్రసాద్, జాయింట్ సెక్రటరీలు రవీందర్‌రావు, వెంకటేశ్వర్లు, అదనపు సెక్రటరీలు నామా కోటేష్, జంగారెడ్డి, టి. నర్సింహ్మారెడ్డి, కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సమాజ పోకడలపై ధ్వజమెత్తిన పదునైన కవిత్వం..

## తిరుమల వెంకటస్వామి 'కవితావిక'!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః 244పేజీల్లో తిరుమల వెంకటస్వామి కవిత్వం పరుచుకుంది. పుప్పొడిని వెదజల్లే తావిలా 'కవితావిక' స్ఫూర్తివంతంగా ఉంది. నిజాల్ని నిర్భయంగా పలికే కవి ఈ టీవీ.పాలకులు ఆదాయాల కోసం ప్రోత్సహించే రంగాలు పౌరులకు వ్యసనాలై డబ్బును దుబారా చేయడాన్ని ఈ కవి తీవ్రంగా విమర్శిస్తున్నారు. కష్టాల్ని ధైర్యంగా ఎదురించే ధిక్కార స్వరం, ముందుకు దూసుకుపోయే నిత్య చైతన్యం ఈ కవిది. ఒకప్పుడు ఉత్తరాలు ఎలా మనలో ఆనందాన్ని నింపేవో కుటుంబ ఆత్మీయ బంధాలను ఎలా పండుగ చేసుకుంటామో తిరుమల వెంకటస్వామి ఆ భావాలను కవిత్వం చేసిన తీరు ఆర్ద్రంగా ఉంది. పూలజడలు వనితలకు ఎంతో అందాన్నిస్తాయి. పూలను కొప్పుల్లో తురిమి మగువ మురిసిపోతుంది. పూలూ తమ జన్మ ధన్యమైనట్లు భావిస్తాయి. కానీ ఆధునికత పేరుతో కొప్పులు లేని క్రాఫ్‌లతో స్త్రీలు తమ సహజమైప అందానికి దూరమవుతున్నారని, పూలను గౌరవించని వనితలను చూసి పూలు శాపం పెట్టాడాన్ని సృజనాత్మకంగా వూహిస్తూ కవి రాసిన కవిత్వం బావుంది. ఛానళ్ళు, పత్రికలు ప్రజలవైపు నిలబడటం లేదనే ఆవేదన కవి టీవీ తన కవిత్వంలో రాసారు. ఇల్లజటే ఏడుకొండల్లా ఆధ్యాత్మిక పవిత్ర పరిమళాలు చిందాలని, కులమత వర్గ భేదాలు లేని సమసమాజాన్ని కవి కల గంటున్నాడు. నిజము దప్ప అన్నింటిని గెలిపించు /న్యాయవాదులు నల్ల సముద్రాలు (పేజీ46), కులసంఘాల బెట్టువారలు– చీ/మల పుట్ట జేరెడు సర్పంబులట్లు(పేజీ90), మానవత్వమే దైవంబు(పేజీ142), నేడు గాయకుల గొంతులు/పాడు గానివలె పాడుచుండిరి(పేజీ183),దైవదత్తమౌ పాండిత్యముగాదే విద్వత్ గద్వాల చెన్నకేశవ(పేజీ215), పాలనా ప్రాంతమ్ములందు పాలకులు/ప్రజల క్షేమంబులు యోచించుట లేదు(242)..ఇలా తిరుమల వెంకటస్వామి(టీవీ స్వామి) కవత్వం వచనమూ, పద్యంలోనూ పదునైన గొప్ప కవిత్వాన్ని జీవిత సత్యాలను కాస్తా కఠినంగా చెప్పినా...సమాజం ఎలా ఆదర్శంగా ఉండాలో ఈ కవి నిర్మొహమాటంగా చెప్పిన తీరు నేటి కవులకు ఆదర్శంగా నిలుస్తుంది!!

# రోగనిరోధక శక్తి ఎక్కువైతే పిల్లలకు ముప్పే

- వాస్క్యులైటిస్, ఆర్థరైటిస్, కవాసాకి డిసీజ్‌లు వచ్చే ప్రమాదం
- ప్రపంచ ప్రఖ్యాత వైద్యనిపుణుడు ప్రొఫెసర్ సుర్జీత్ సింగ్
- కిమ్స్ ఆస్పత్రిలో పీడియాట్రిక్ రుమటాలజీపై సదస్సు





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: "సాధారణం గా మన శరీరంలో ఉండే రోగనిరోధక శక్తి బయటి నుంచి వచ్చే బ్యాక్టీరియాలు, ఇన్ఫెక్షన్లపై పోరాడుతుంది. కానీ, అది బాగా ఎక్కువైతే.. మన సొంత శరీర అవయవాలనే శత్రువులుగా భావించి వాటి మీద దాడి చేస్తుంది. అప్పుడు ఆ అవయవాలు క్రమంగా క్షీణిస్తాయి. దీనివల్ల వచ్చే వాస్క్యులైటిస్, ఆర్థరైటిస్, కవాసాకి డిసీజ్ లాంటివి అత్యంత ప్రమాదకరం. దురదృష్టకరమైన విషయం ఏంటంటే, పిల్లలకు కూడా ఇవి సోకేందుకు చాలా అవకాశం ఉంటుంది. వాళ్ల విషయంలో తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. తరచు జ్వరం, ఒంటిమీద దద్దుర్లు, దగ్గు, జలుబు లాంటివి వస్తుంటే వెంటనే జాగ్రత్తపడి ఇమ్యునాలజీ నిపుణుల వద్దకు తీసుకెళ్లాలి. లేనిపక్షంలో పిల్లలకు ప్రాణాపాయం సంభవించే ప్రమాదం సైతం ఉందని ప్రపంచ ప్రఖ్యాత పీడియాట్రిక్ రుమటాలజిస్ట్, ఇమ్యునాలజిస్ట్, చండీగఢ్‌లోని పీజీఐఎంఈఆర్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ సుర్జీత్ సింగ్ తెలిపారు. ఐదేళ్లలోపు పిల్లలకు గుండె రక్తనాళాల్లో వాపు వచ్చి, గుండె వైఫల్యం సంభవించే అత్యంత ప్రమాదకరమైన కవాసాకి డిసీజ్ అనే వ్యాధి వచ్చిన వారిలో ఇప్పటివరకు వెయ్యి మందికి పైగా పిల్లలకు చికిత్స చేసి, వారి ప్రాణాలను కాపాడిన చరిత్ర ఉన్న ప్రొఫెసర్ సుర్జీత్ సింగ్. ఆదివారం నగరంలోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో పీడియాట్రిక్ రుమటాలజీపై జరిగిన సదస్సులో పాల్గొని కీలక ప్రసంగం చేశారు. ఈ సదస్సును కిమ్స్ ఆస్పత్రుల సీఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు, చీఫ్ నియోనాటాలజిస్ట్, క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ బాబు ఎస్. మదార్కర్, పీడియాట్రిక్ ఇమ్యునాలజీ, రుమటాలజీ విభాగం కన్సల్టెంట్ డాక్టర్ అబర్ణా తంగరాజ్, పీడియాట్రిక్స్ విభాగం క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ పరాగ్ శంకర్‌రావు డెకాటే, ప్రారంభించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 400 మందికి పైగా వైద్యులు హాజరైన ఈ సదస్సులో ప్రధానంగా పిల్లలకు వచ్చే పలు రకాల సమస్యలు, ముఖ్యంగా రోగ నిరోధక శక్తి ఎక్కువ కావడం, తక్కువ కావడం వల్ల వచ్చే సమస్యలపై కూలంకషంగా చర్చించి, సమగ్ర వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఆస్పత్రిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ రుమటాలజీ అండ్ క్లినికల్ ఇమ్యునాలజీ విభాగం క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ వీరవల్లి శరత్ ,పీడియాట్రిక్ అకాడమీ ఆఫ్ తెలంగాణ స్టేట్ (పాట్స్), ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపీ) జంటనగరాల శాఖ, లిటిల్ వన్స్ క్యూర్ ఫౌండేషన్ సహకారంతో కిమ్స్ కడల్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో సీనియర్ కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్, పీడియాట్రీషియన్ డాక్టర్ అపర్ణ సి, ఇంకా డాక్టర్ కె.వి. అనిల్ కుమార్, డాక్టర్ గుమ్మడి అంజని, డాక్టర్ అబర్ణా తంగరాజ్, డాక్టర్ జాస్తి శ్రీరేఖ, డాక్టర్ సంబిత్ సాహు, డాక్టర్ పి. రాకేష్ కుమార్ పాల్గొన్నారు.

# గాయత్రినగర్ ఫేజ్ – 2 అధ్యక్షులుగా చందునాయక్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ కాలనీ ఫేజ్ – కాలనీ అధ్యక్షులుగా చందునాయక్ ఎన్నికయ్యారు. ఆదివారం కాలనీలో జరిగిన కాలనీ జనరల్ బాడీ సమావేశంలో కాలనీ వాసులు నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చందునాయక్, ఉపాధ్యక్షులుగా వల్లోజు నవీన్‌కుమార్, జనరల్ సెక్రటరీగా గడ్డం వంశీక్రిష్ణ, జాయింట్ సెక్రటరీగా కె. గణేష్‌యాదవ్, కోశాధికారిగా కె. శరత్ బాబు, కార్యవర్గ సభ్యులుగా ముల్ల ఖాజాహుస్సేన్, ఎస్. ఏడుకొండలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాలనీ నూతన అధ్యక్ష, కార్యదర్శులు చందునాయక్, వంశీక్రిష్ణలు మాట్లాడుతూ కాలనీ వాసులు తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్నందుకు కాలనీ వాసుల అండదండలతో కాలనీ కార్యవర్గ సభ్యుల మంతా కాలనీ అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తామని, కాలనీ సమస్యలను అదికారులు, ప్రజా ప్రతినిదుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కోసం ముందుకు సాగుతామని తెలిపారు.

# యుజీడి, నాలా పూడికతీత సమస్యలు పరిష్కరిస్తా : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సుధానగర్ లో యుజీడి, నాలా పూడికతీత సమస్యలను పరిష్కరిస్తానని మౌలాలి కార్పొరేటర్ గున్నా ల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. ఆదివా రం ఆ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ ఆధ్వర్యంలో కాలనీవాసులు, కార్పొరేటర్ ను కలిసి, భూగర్భ డ్రైనేజీ (యుజీడి), నాలా పూడిక తీత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, ఇటీ వల బాగా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడ్డ గుంతలు, ఇంకా నాలాలో పూడిక తీత తీయని కారణంగా చిన్న పాటి వాన జల్లు కురిసినా తమ ఇళ్లలోకి వరద, డ్రైనేజీ నీళ్లు వచ్చాయని చెప్పారు. ఈ సమస్యలపై స్పందించిన కార్పొరేటర్ సునీత యాదవ్ మాట్లాడుతూ...సంబంధిత అధికారులతో మాట్లాడి మీ కాలనీలోని సమస్యలు పరిష్క రిస్తానని హామీనిచ్చారు. ప్రతి సంవత్సరం అధికారులు నాలాలో పూడికతీత తీయడం లో ఘోరంగా విఫలమవుతున్నారని మండి పడ్డారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా వానాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇకనైనా అధికారులు సమ స్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కార్పొరేటర్ సూచించారు.

# ఉప్పలమ్మ తల్లి బోనాలు..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్, జవహర్ నగర్ లోని "శ్రీ లక్ష్మీ ఉప్పలమ్మ తల్లి దేవాలయం" లో శ్రావణ మాసం బోనాలు నిర్వ హించారు.వేడుకల్లో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. బోనాల నిర్వా హకులు వై.సంజీవ్ రెడ్డి అతిథులను స్వాగతించి వినయ్ కుమార్ ని సన్మానించి, అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. బోనాల వేడుకల్లో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్ బీజేపీ నాయకులు సాయి కుమార్, జ్ఞానేశ్వర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు ప్రసన్న లక్ష్మి, పద్మావతి, రాధ, పవన్, అనిల్ కుమార్ ,కుమార్,సోనమ్ మరియు స్థానికులు,నాయకులు పాల్గొన్నారు.

# చౌదరి గూడెం ఆర్యసమాజం ఆధ్వర్యంలో యుజుర్వేద పారాయణ మహాయజ్ఞం



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(ఆగస్టు:10): మండల కేంద్రము లోని ఆర్యసమాజం లో ఆదివారం నాడు యుజుర్వేద పారాయణం ప్రారంభం అయిందని మచ్చ సుధాకర్ రావు ప్రధా న్ తెలిపారు. ఈ కార్యక్రమం ఈ రోజు నుండి మంగళవారం వరకు యూజుర్వేద పారాయణ యజ్ఞం జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ శ్రావణ మాసం లో ఈ మూడు రోజుల కార్యక్రమం ప్రారంభమైనట్లు ప్రదాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యజ్ఞ బ్రాహ్మలు శ్రీ అరవింద్ శాస్త్రి. వాసుధశస్త్రి, 46. సంవత్సరాల నుండి ఈ కార్యక్రమము నడిపించు చున్నారని ఆయన తెలిపారు. ఈ రోజు 5. జంటలతో యజ్ఞం లో పాల్గొన్నారు. అనంతరం సప్సంగం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రదా న్ మచ్చ సుధాకర్ రావు, గౌరవ అధ్యక్షులు కోనేరు నర్సింగ్ రావు మంత్రి కోనేరు శ్రీనివాస్ గంగా బస్వరా జ్, బాల బ్రహ్మా చారి, సంకోజి శ్రీనివాస్, పూర్రా చిన్నయ్య, వర్కల శివరాజ్, నల్లబగ్గయ్య, మంగలి. రాంచందర్, అరవింద్, మద్దే మేఘనాత్ తదితర భక్త బృందం పాల్గొన్నారు.



# పిలిస్తే పలికే నాయకుడు డీవీఆర్ -ఘనంగా దేవర వెంకట్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 10): చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయా పార్టీల నాయకులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఆయనతో కేక్‌కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. పిలిస్తే పలికే నాయకునిగా పేరు తెచ్చుకున్న ఆయన ఆయురారోగ్యాలతో పది కాలల పాటు ఆనందంగా జీవించేలా భగవంతుడు ఆయనకు శక్తి ప్రసాదించాలని అభిమానులు వేడుకుంటున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, శాలువలు, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. మరికొందరు వాట్సాఫ్, ఫేసుబుక్ ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

దుప్పట్లు, పుస్తకాల పంపిణీ....

చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల మైనార్టీ నాయకులు మహ్మద్ ఖదీర్‌పాషా, సయ్యద్ ఫరూక్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షులు అబ్బుల్ అజీజ్(లియఖత్) చేవెళ్లలోని ప్రభుత్వ బాలికల, బాలుర, కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాశ్రేయస్సుకై పాటుపడే సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని, ఆయన ఎన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించి ప్రజలకు సేవలందించేలా భగవంతుడు శక్తి ప్రసాదించాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మొయినాబాద్ మాజీ జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, మాజీ సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్త, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ వార్డు సభ్యులు మల్లారెడ్డి, మల్లేష్, జంగోళ్ల హరికృష్ణ, మండల మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు దేవర కృష్ణారెడ్డి, మద్దెల చింటు, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గజ్జెల యాదగిరి, కాసుల సురేష్, పంచాయతీ సిబ్బంది యాదయ్య, నరేందర్‌రెడ్డి, యాదగిరి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా పుంజారి శివశంకర్ 96వ జయంతి వేడుకలు

- బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్




జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:10): జిల్లేడు- చౌదరి గూడెం మండల కేంద్రము లో ఆదివారం నాడు పుంజాల శివశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం అమే మాట్లాడుతూ. శివశంకర్ భారత రాజకీయాలలో ఒక వినూత్న రాజకీయ నాయకులు గా బి సి, ఎస్సీ, ఎస్టీ కుల సామాజిక వర్గాల కు న్యాయం చేయాలని పట్టు దలతో ఎంతొ కృషి చేసిన మహ నియులని అమే తెలిపారు. ఆయన సామాజిక వర్గాల కు న్యాయం చేయాలని న్యాయ్యవస్థలో సమానత్వాన్ని ప్రచారం జనబారత సేవకు నియమించిన నాయకులు, అంతేకాకుండా బి సి ల ఎనలేని కృషి చేశారని ఆమె తెలిపారు. 1980 లో కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ఉండి బి సి ఎస్టీ ఎస్సీ, మైనారిటీ లకు ఉద్యోగాల్లో, విద్యలో రిజర్వేషన్ల కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని రిజర్వేషన్లు కల్పించా రని అమే తెలిపారు. 1981 లో న్యాయ్యవస్థపై న్యాయ మూర్తుల తో ప్రసంగిస్తూ, ఉన్నత న్యాయస్థా నాలలో పై కులాల ఆధిపత్యం ఉందని బి సి ఎస్సీ ఎస్టీ లకు ఎక్కువశాతం కల్పించాలని అమే తెలిపారు. పార్లమెంటులో గళమేత్త రని అమేతెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బి సి సేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్‌డిఎఫ్, సిడిపి నిధులను విడుదల చేయండి

- చౌదరి గూడెం మండల మాజీ ఎం పి టి సి రాములు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:10): రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే గత బి ఆర్ ఎస్ పార్టీ హయాంలో వేసిన సి సి రోడ్డు లు, డ్రైనేజీ వర్కులకు ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చోరువ తీసుకొని పాత పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని పద్మా రం మాజీ ఎం పి టి సి రాములు కోరారు. ప్రస్తుత ప్రభుత్వం స్పందించి వెంటనే నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతప్రభుత్వా ఆదేశాల మేరకు మా బోటిచిన్న కార్యకర్తల గత ప్రభుత్వం మోసం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మా పై గత ప్రభుత్వం మి కు మంజూరీ పనులను వెంటనే పనులు పూర్తి చేయాలని అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆదేశాల మేరకు పనులు పూర్తి చేశామని ఆయన తెలిపారు. ఆ పనులకు అప్పులు చేసి పనులు పూర్తి చేశామని తెలిపారు. ప్రస్తుతం తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఎన్నో ఇబ్బందుల కు గురౌతున్నమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న కాంగ్రెస్ ప్రభుత్వం లో వేసిన సి సి రోడ్డు లకు, డ్రైనేజీ బిల్లులు విడుదల చేశారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వ నాయకుల మీద కోపం తో మాలాంటి చిన్న కార్యకర్తల పై బ్రమ్మస్త్రం వేయకండి సారు అని ఆయన అన్నారు. ఇప్పటి కైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనసు చేసుకొని ఎస్ డి ఎఫ్, సీడిపి, నిధులతో వివిధ పనులు పూర్తి చేసి న వాటికి వెంటనే నిధులు విడుదల చేయాలని మాజీ ఎం పి టి సి రాములు కోరుతున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 10) : ఒడల పరిధిలోని గట్టిప్పలపల్లి గ్రామానికి చెందిన కోల పెద్ద అంజయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. అంజయ్య మృతి విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి మనో ధైర్యాన్ని చెప్పి అంజయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బాధిత కుటుంబానికి తన వంతు సహకారంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి అందజేసిన 3వేల రూపాయల ఆర్థిక సాయాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేణురెడ్డి, శెట్టి జనిర్ధన్, మట్ట అంజయ్య, శెట్టి రాజశేఖర్, సయ్యద్ జాంగీర్, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన వెల్‌జాల్ నాయకులు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 10) : మండల పరిధిలోని వెల్‌జాల్ గ్రామానికి చెందిన విశ్రాంత రైల్వే ఉద్యోగీ నాగులపల్లి ముకుందరావు కుమారుడి వివాహానికి వెల్‌జాల్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తలకొండపల్లి మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్‌యాదవ్, లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ ధర్మకర్త మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌మూర్తి, మాజీ ఉప సర్పంచ్ నక్కర్సింలు, అశోక్‌బాబు, చంద్రశేఖర్‌గౌడ్, నరేందర్‌గౌడ్, శ్రీశైలం, చెన్నయ్య, రవీంద్రచారి, వెంకట్‌రెడ్డి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

–డీవీఆర్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 10): రక్తదానం ప్రాణదానంతో సమానమని పర్యావరణ అవార్డు గ్రహీత, సామాజికవేత్త రామకృష్ణారావు అన్నారు. చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు బీర్ల గణేష్, ఉదయ్‌మోహన్‌రెడ్డిలా ఆధ్వర్యంలో గాంధీ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈరక్తదాన శిబిరంలో 65మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రక్తదానం మహాధానం అని, అన్నిదానాల కన్న రక్తదానం గొప్పదని తెలిపారు. రక్తహీనతతో చాలా మంది బాధపడుతున్నారని, ప్రమాదాలు జరిగినప్పుడు రక్తం దొరకకా ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడుతున్న రక్తదాతలు దేవుళ్లతో సమానమన్నారు. ఆరోగ్యవంతులు ప్రతి 3నెలలకోసారి రక్తదానం చేయవచ్చున్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్త, సొసైటి డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, మండల మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు దేవర కృష్ణారెడ్డి, మద్దెల చింటు, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గజ్జెల యాదగిరి, కాసుల సురేష్, పంచాయతీ సిబ్బంది యాదయ్య, నరేందర్‌రెడ్డి, యాదగిరి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# రీజెన్సీలో 'డెజ్యూనర్ రాయల్' ప్రత్యేక విందు





హైదరాబాద్, మేజర్ న్యూస్ : పువ్వుల అలంకరణతో ఉన్న ఆ ఫౌంటెన్ మనస్సుకు హాయిని ఇస్తూ ఉంటే, ఐపీల్ టవర్ సరికొత్త అనుభూతులను అందిస్తూ ఉంటే, గోడలపై ఉన్న కళాత్మక అలంకరణలు కనువిందు చేస్తూ ఉంటే.. ఏదో ఒక కలల ప్రపంచంలోకి అడుగు పెట్టిన అనుభూతి కలుగుతుంది. అది మరెక్కడో కాదు.. రీజెన్సీ కాలేజీలో 'డెజ్యూనర్ రాయల్' పేరుతో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫ్రెంచ్ విందులో కనిపించిన దృశ్యాలు. షెఫ్ రోహిత్ రాజోలే మార్గదర్శకత్వంలో ఐదో సెమిస్టర్ బీహెచ్ఎంసీటీ విద్యార్థులు దీనిని నిర్వహించారు. కుకింగ్ స్కిల్స్, క్రియేటివిటీ, టీమ్ వర్క్ ఈ వేడుకలో ప్రతిబింబించాయి. భవిష్యత్తు అతిథ్య రంగ నిపుణులను తీర్చిదిద్దే కళాశాల సంకల్పానికి ఇది నిదర్శనంగా నిలిచిందనడంలో ఎటువంటి సందేహం లేదు.

పర్యాటక, అతిథ్య రంగాలలో భారత్, ఫ్రాన్స్ మధ్య సంబంధాలు పెరుగుతున్న నేపథ్యంలో ఫ్రెంచ్ వంటకాలను ఈ కార్యక్రమం కోసం ఎంచుకున్నారు. సాంస్కృతిక మార్పిడి, భారతదేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఫ్రెంచ్ హోటల్ చైన్లు ఈ అతిథ్య రంగంలో కెరీర్ నిర్మించుకోవాలనుకునే విద్యార్థులకు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయి. కళాత్మక ప్రదర్శన, క్రమశిక్షణకు ప్రసిద్ధి చెందిన ఫ్రెంచ్ వంటకాలు, ప్రపంచ వంట కళలకు పునాది వేస్తాయి. ఇవి విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను అందించడం, డైనింగ్ మర్యాదలు నేర్చుకునే అవకాశం కల్పిస్తుంది. లగ్జరీ హాస్పిటాలిటీ రంగంలో అంతర్జాతీయ స్థాయి కెరీర్‌కి సన్నద్ధం చేస్తాయి.

'రేడియన్స్, క్రిమ్' డెజర్ట్ బుటిక్లో చేతితో తయారు చేసిన మిఠాయిలు అతిథులకు నోరూరించాయి. కళాశాల గోడలపై పాకశాస్త్ర నిపుణుల ఫొటోలు ఆకట్టుకున్నాయి. వారసత్వం, కళలు, సంప్రదాయాన్ని ప్రతిబింబించాయి. ఈ ప్రదర్శన ఫ్రాన్స్ ప్రసిద్ధ వంటకాల వేదికగా నిలిచింది. ప్రత్యేకంగా తయారు చేసిన ఎనిమిది కోర్సుల ప్రత్యేక మెనూ అతిథులు రుచి చూశారు. బట్లర్ విధానంలో వ్యక్తిగత సేవలు అందించడం వల్ల విందు ప్రత్యేకంగా మారింది. ప్రతి వంటకంతో వైన్ కూడా అందజేశారు. ఫ్రెంచ్ ఫైన్ డైనింగ్ సంప్రదాయాలను ప్రతిబింబించాయి. ప్రత్యేకంగా లైవ్ సాల్ట్-క్రస్టెడ్ ఫిష్ కౌంటర్ నిలిచింది. దీంతో అతిథులు నిజమైన ఫ్రెంచ్ వంటకాలను రుచి చూశారు.

ఈ సందర్భంగా రీజెన్సీ కాలేజ్ ప్రిన్సిపాల్ పీ రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 'డెజ్యూనర్ రాయల్' లాంటి కార్యక్రమాలు మనం ఎందుకు పని చేస్తున్నామో తెలియజేస్తాయని చెప్పారు. మా విద్యార్థుల క్రమశిక్షణ, కల్పనాశక్తి అద్భుతమన్నారు. ఆతిథ్య రంగం ఏమి కోరుకుంటుందో? అవన్నీ మా విద్యార్థులు ప్రదర్శిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ ఫ్రాన్సైజ్ (హైదరాబాద్) డైరెక్టర్ మాడ్ మిక్వా, బ్యూరో డి ఫ్రాన్స్ రోహిణి రెడ్డిపల్లి, తత్వ హైదరాబాద్ కార్పొరేట్ షెఫ్, తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ చెఫ్ నవీన్ నాగరాజ్, యంగ్ చెఫ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ, కార్పొరేట్ చెప్ దేబ్రాజ్ భౌమిక్, తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, తెరై కార్పొరేట్ చెప్ రిజ్వాన్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో సోదర భావాన్ని పెంపొందించేది 'రాఖీ': మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సమాజంలో సోదర భావాన్ని పెంపొందించి, అనురాగాను బంధాలను పెంచేది రాఖీపండగ అని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఆదివారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జేఎల్ ఎస్ నగర్ లో ఓ కార్యక్ర మాని కి హజరైన ఆయనకు మౌలాలికి చెంది న కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు షేక్ జాన్ బీ తో పాటు పలువురు మహిళలు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంత రావు మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్క రూ మహిళలను తమ సోదరీమణులుగా భావించి, కష్టాలలో ఉన్న సమయంలో వారికి అండగా ఉన్నప్పుడే రాఖీకు నిజమైన సార్థ కత లభిస్తుందన్నారు. అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అన్నారు.తన సోదరుడు గొప్పగా ఉండాలని, తనకు కొండంత అండగా నిలవాలని ఆకాంక్షి స్తూ సోదరి కట్టే రక్ష 'రాఖీ' అని ఈ సందర్భం గా ఆయన, మహిళలకు శుభాకాంక్షలు
తెలియజేశారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మల్కాజిగిరి ప్రజలకు తాను అందుబాటులో లేకపోవడంతో మరుసటి రోజు కూడా తన వద్దకు వచ్చి రాఖీ కట్టిన మహిళలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం



మహిళలకు అండగా ఉందని, మహిళల సంక్షేమానికి కట్టుబడి అనేక పథకాలు అమ లు చేస్తుందన్నారు. ఇప్పటికే మహిళ లకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ 500 లకే గ్యాస్, వడ్డీ లేకుండా డ్వాక్రా రుణాలు అంది స్తుందని మైనంపల్లి హన్మంతరావు తెలిపారు.

## ఉమెన్స్ తైక్వాండో పోటీలు..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఖేలో ఇండియా, అస్మిత ఉమెన్స్ తైక్వాండో లీగ్-2025 ను తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు, సుమారుగా 300 మంది ఉమెన్స్ క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేసారు, ఇయొక్క కార్యక్రమన్నీ ముఖ్యఅతిథిగా ఆకుల శ్రీవాణి, సరూర్ నగర్ కార్పొరేటర్ విచ్చేసి క్రీడలను ప్రారంభించారు. విజయం సాధించిన వాళ్ళకి , బహుమతులు ,మెడల్స్ ,అందజేశారు , కార్యక్రమంలో కార్యనిర్వహక అధ్యక్షులు గుర్రం కృష్ణ ,,కార్యనిర్వహక సెక్రెటరీ సరబ్ సంతోషి జనరల్ సెక్రెటరీ మీర్ వహజ్ హలీ ఖాన్ ,,కోశాధికారి ,మారుతి వరప్రసాద్ ,టెక్నికల్ కమిటి చైర్మన్ నరసింహ గారు, ఎడ్యుకేషన్ కమిటి చైర్మన్ సోమ విజయ్ కుమార్, రవి కుమార్, కృష్ణ,పాల్గొన్నారు.



రాఖీ పండుగ పురస్కరిం చుకుని శనివారం బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి సర్కిల్ ఉపా ధ్యక్షుడు జోగు శ్రీనివాస్ కు ఆయన సోదరి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆయన, తన సోదరికి కానుక అందజేసి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. -మల్కాజిగిరి, మేజర్ న్యూస్

## సన్మానం...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బండారు దత్తాత్రేయ మాజీ గవర్నర్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ లో తన గురు స్థాయిలో ఉన్న నాయకులు డాక్టర్ మనోహర్ షిండే , డాక్టర్ బీరవోలు సురేందర్ రెడ్డి , శ్రీ వడ్ల భాగయ్య , శ్రీ రామచంద్రయ్య ను రాంనగర్ లోని తన నివాసంలో సత్కరించడం జరిగింది.

## మహాలక్ష్మినగర్ కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని మహాలక్ష్మినగర్ కాలనీలో గత నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాల మూలంగా కాలనీలోని ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరుతుందన్న సమాచారంతో స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆదివారం కాలనీని సందర్శించి సమస్యను తెలుసుకొని వెంటనే హైడ్రా అధికారులను పిలిపించి సమస్యను పరిష్కరించచేశారు. ఈ కార్యక్రమంలో హైడ్రా సూపర్‌వైజర్ సతీష్, కాలనీ అధ్యక్షులు యాదయ్య, రాజు, హరి, బిజెపి నాయకులు విష్ణువర్దన్, శంకరయ్య, ప్రధాన కార్యదర్శి విష్ణు వర్దన్‌రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు సురేష్‌కుమార్,కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం 11న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

### కో ఆర్డినేషన్ కమిటి ఆఫ్ పెన్షనర్స్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్రహ్మాచారి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు పరిష్కరించపోవడం వల్ల ఈనెల 11 వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కో ఆర్డినేషన్ కమిటి ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు ధర్నాను జయప్రదం చేయాలని టిపిఆర్‌పిఎ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం జనప్రియ హోమ్స్ కాలనీ చింతల్‌కుంట లోజరిగిన సమావేశంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. బ్రహ్మాచారి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలలో నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించడం తప్ప మిగిలిన ఏ హామీని నెరవేర్చలేదన్నారు. సమసయలు పరిష్కరించకపోవడం వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు అసంతృప్తితో ఉండి కేసీఆర్‌ను ఓడించి కాంగ్రెస్‌కు పట్టం గట్టిన సంగతి రేవంత్‌రెడ్డి మర్చిపోద్దని ఈ విషయాలను రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెల్లడానికి ఈనెల 11 వ తేదీ 11 గంటల నుండి కలిసి వచ్చే పెన్షనర్ల సంఘాలతో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ఈ ధర్నా కార్యక్రమంలో ఉద్యోగులు, పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని ఈ సందర్భంగా బ్రహ్మాచారి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు యన్ సుదర్శన్‌రెడ్డి, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎం.క్రిష్ణారావు, బిజెఎమ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కె. భగవంతరెడ్డి, కోశాధికారి యస్ భాస్కర్‌రాజు, కార్యదర్శి కేశవరావు, కె. బలరాం తదితరులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లెళ్ళ అనుబంధం మరుపురానిది : వినయ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల అనుబంధం మరుపురానిదని వికలాంగుల హక్కుల పోరాట పరిరక్షణ సమి తి మేడ్చల్ మల్కా జిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్.వినయ్ అన్నా రు. శనివారం రాఖీ పండుగ సందర్బంగా వినయ్ చెల్లెళ్ళు విజ యలక్ష్మి, సంధ్యారాణి, ఉటిలా శ్రావణి, ఫరీన్, రజిత తదితరులు మల్కాజిగిరికి వచ్చి ఆయనకు స్వీట్స్ తిని పించి, రాఖీలు కట్టా రు. మా అన్నయ్య ఎల్ల వేళలా ఆయురారో గ్యాలతో సుఖసంతో షాలతో నిండు నూరేళ్లు జీవించాలని దీవించారు. కానుకలు ఏమి ఆశించకుండా రక్త సంబంధానికి విలువ ఇచ్చి జరుపుకునే అనురాగాల ఆత్మీయపండుగ రాఖి అన్నారు. ఈ సందర్భంగా వినయ్, తన చెల్లెళ్ళకు కానుకలు అందజేసి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# జై గౌడ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 10: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కృషి చేసిన వ్యక్తి గోల్కొండ చక్రవర్తి సర్దార్ పాపన్న గౌడ్ అని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శ్రీ సర్దార్ పాపన్న మహారాజ్ ధర్మ పరిపాలన సంస్థ, జై గౌడ్ ఉద్యమం జాతీయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375 వ జయంతి జాతీయ వారోత్సవాలు రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,బీసీ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, జోగి రమేష్, మాజీ ఎంపీ భరత్ గౌడ్, గుల్బర్గా ఎమ్మెల్సీ జయదేవ్ గుత్తా కలిసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కేవలం గౌడ కులస్తులకే కాకుండా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు కేవలం గౌడ కులస్తులే కాకుండా అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలని సూచించారు. చిన్న చిన్న ప్రాంతాలను జయించి మొఘలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై తన జెండా ఎగురవేశాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దక్కన్ ప్రాంతంలో మొట్టమొదటి బహుజన రాజ్యాన్ని స్థాపించిన ఘనత పాపన్నకే దక్కుతుందని పేర్కొన్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్ టీపిసిసి జనరల్ సెక్రెటరీ డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో జై గౌడ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గుండ్రాతి నారాయణ గౌడ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు చిట్టి బొమ్మ కిషోర్ గౌడ్, కందికంటి అశోక్ గౌడ్, సంపత్ గౌడ్, గార్యాల కృష్ణ గౌడ్, మల్లేష్ గౌడ్ , నరసింహా గౌడ్, చక్రపాణి గౌడ్, దేవులపల్లి సుధాకర్ గౌడ్, నరసింహ గౌడ్ , కుమార్ గౌడ్, సుధాకర్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, బొంగు రమేష్ గౌడ్, మెట్టు నాగయ్య గౌడ్, యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ దశల వారీగా అభివృద్ధి చేస్తున్నాం : ఎమ్మెల్యే గాంధీ



హఫీజ్ పేట్, మేజర్ న్యూస్ : నియోజకవర్గం లోని ప్రతి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఉషోదయ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఎమ్మెల్యే గాంధీని ఆదివారం వివేకానంద నగర్ లోని ఆయన నివాసలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ, రోడ్డు,విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ దశల వారీగా నియోజకవర్గం లోని ప్రతి డివిజన్ ను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. హఫీజ్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఒరాకిల్,ఏఐ కొత్త సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత మార్పుకు తోడ్పడుతూ

## గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్ విస్తరణ, ప్రారంభించిన రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ఈ అఫ్పైస్ విస్తరణతో హైదరాబాద్ ప్రపంచ సాంకేతిక, ఇన్నోవేషన్ కేంద్రంగా ఉన్న స్థానం మరింత బలపడిందని డి. శ్రీధర్ బాబు, ఐటీ, ఈ, సీ, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన వ్యవహారాల శాఖ మంత్రి, తెలంగాణ ప్రభుత్వం, గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభిస్తూ అన్నారు .సర్వీస్ ఆధారిత కంపెనీలను నడపడం తేలిక, కానీ ప్రొడక్ట్ ఆధారిత కంపెనీలు ఎక్కువ సవాళ్లు ఎదుర్కొంటాయి. హైదరాబాద్ టెక్ హబ్‌గా పెరుగుతున్న గుర్తింపు ప్రశంసనీయం. సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ ఎగుమతుల్లో తెలంగాణను అగ్రస్థానంలో ఉంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కంపెనీలు యూనికార్న్ స్థాయిని సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కృత్రిమ మేధస్సు సాంకేతికత, పరిపాలనపై వేగంగా చూపుతున్న ప్రభావాన్ని ప్రస్తావిస్తూ, విద్యార్థులు, వృత్తి నిపుణుల కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కోర్సులను అందించే ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. గతంలో మూడు మాత్రమే ఉన్న యూనికార్న్ లు ఇప్పుడు హైదరాబాద్‌లో 30%-%40కి పెరిగాయని, 400సీట్లు ఉన్న ఈ కొత్త కార్యాలయం సామర్థ్యం భవిష్యత్తులో 4%-%6 రెట్లు పెరిగి రాష్ట్రం, నగరానికి మరింత గుర్తింపును తెస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యూకే ప్రధాన కేంద్రంగా ఉన్న ఈ గ్లోబల్ ఒరాకిల్ భాగస్వామి ఐటీ సేవల సంస్థ, హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న 200 మంది సిబ్బందిని వచ్చే రెండు సంవత్సరాల్లో 500 మందికి పైగా పెంచాలని ప్రణాళికలు ప్రకటించింది. ఈ విస్తరణ లో భాగంగా అత్యాధునిక 400 సీట్ల సామర్థ్యంతో కూడిన కొత్త సౌకర్యాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌లో జోడించడం ద్వారా, హైదరాబాద్‌ను ఒరాకిల్ క్లౌడ్, ఈఆర్పి, ఏఐ ఎంటర్‌ప్రైజ్ ట్రాన్స్‌ఫర్మేషన్ సర్వీసులకు వ్యూహాత్మక కేంద్రంగా మరింత బలపరిచింది. ఈ ఇన్నోవేషన్ సెంటర్ మా ప్రయాణంలో ఒక పెద్ద మైలురాయి. ఇది మాకు గ్లోబల్ కస్టమర్లకు మరింత సమర్థవంతంగా మద్దతు ఇవ్వడమే కాకుండా,కొత్త సాంకేతికతలలో మార్పును నడిపే స్థితిని కల్పిస్తుందని ఛైర్మన్ ప్రవీణ్ రెడ్డి బద్దం అన్నారు. ఈ కార్యక్రమంలో కో డైరెక్టర్ సుజాని రెడ్డి బద్దం,చీఫ్ గ్రోత్ ఆఫీసర్ ఉదయ భాస్కర్ గామిని పాల్గొన్నారు.

# బేబీ అక్షర భరతనాట్యం అదుర్స్

- యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో భరతనాట్య ప్రదర్శన
- అందరినీ ఆకట్టుకున్న అక్షర భరత నాట్యం





నిజాం పేట్, మేజర్ న్యూస్: బేబీ అక్షర భరతనాట్యం అందరినీ ఆకట్టుకుంది. యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం సన్నిధిలో నిర్వహించిన భరతనాట్యం లో ప్రముఖ కవి రచయిత నటుడు చంద్రహాస్ డాక్టర్ ఉమాదేవి ల గారాలపట్టి బేబీ అక్షర భరతనాట్యం అబ్బురపరిచింది. నాట్యాచారిని ప్రసన్నలక్ష్మి శిష్య బృందంతో కలిసి చేసిన భరతనాట్యం అద్భుతం అద్వితీయంగా నిలిచింది. భరతనాట్యం ప్రదర్శన అనంతరం చిన్నారి అక్షరను పలువురు అభినందించారు.

# శ్రీశ్రీశ్రీ మాల పోచమ్మ, ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం





దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటలో శ్రీశ్రీశ్రీ మాల పోచమ్మ, ఎల్లమ్మ తల్లి వార్ల విగ్రహ ప్రతిష్ట, కళ్యాణం మహోత్సవము ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట, కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, తాజా మాజీ కౌన్సిలర్లు ఎంబరి లక్ష్మీ ఆంజనేయులు, అర్కల అనంతస్వామి ముదిరాజ్, షామీర్పేట్ హనుమంతరావు, మాజీ ఉప సర్పంచ్లు కుంట్ల అమర్నాథ్, రాఘవేందర్ గౌడ్, వార్డు ప్రెసిడెంట్లు రమేష్ ముదిరాజ్, ఉప్పరి లక్ష్మణ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072